ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.31.05.2025 సమయం.1.10గంటలు

ముఖ్యాంశాలు

1. మిస్ వరల్డ్-2025 ఫైనల్స్ పోటీలు ఈ సాయంత్రం హైదరాబాద్ లో జరుగుతాయి.

2. ఎంపి లాడ్స్ నిధులను నిష్పక్షపాతంగా పేదప్రజల అభివృద్ధికోసం వెచ్చిస్తున్నామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

3. ఈరోజు అంతర్జాతీయ పొగాకు వ్యతిరేకం దినం సందర్భంగా... రాష్ట్ర వ్యాప్తంగా పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

4. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఈరోజు, రేపు పలు చోట్ల మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.

**MISS WORLD**

మిస్ వరల్డ్-2025 తుది పోటీ ఈ సాయంత్రం హైదరాబాద్ లోని HICC లో జరుగనుంది. నెల రోజులుగా జరిగిన వివిధ పోటీలు , సామాజిక కార్యకలాపాలు , స్ఫూర్తిదాయిక సవాళ్ళ అనంతరం, బాలీవుడ్ తరాల ఆకర్షణీయ ప్రదర్శనల మధ్య 108 మంది వివిధ దేశాల ప్రతినిధులు పోటీ పడతారు. 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ తో పాటూ పలువురు బాలీవుడ్ నటులు ఈ సందర్భంగా ప్రదర్శనలు చేస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు , సామాజిక సేవకుడు సోనూ సూద్ మిస్ వరల్డ్ హుమానిటేరియన్ పురస్కారాన్ని అందుకోనున్నారు. సోనూ సూద్ తో పాటూ , వివిధ రంగాలకు చెందిన పెట్టుబడిదారులు ,

ప్రముఖులు మరికొందరూ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. మొదట ప్రతి కాంటినెంట్ విభాగం నుంచి పది మంది చొప్పున సెమీ ఫైనలిస్టులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ప్రతి విభాగం నుంచీ ఐదుగురిని , ఆ తర్వాత ఇద్దరు చొప్పున ఎంపిక చేస్తారు. ఫైనల్స్ లో ప్రతి ఖండం నుంచి ఒక్కొక్కరు చొప్పున నలుగురు తుది ప్రశ్నకు మెరుగైన సమాధానం ఇచ్చి కిరీటం కైవసం చేసుకుంటారు. మిస్‌వరల్డ్ విజేతకు సుమారు 8 కోట్ల రూపాయిల నగదు లభిస్తుంది. కాగా, ఈ గ్రాండ్ ఫినాలే ఈవెంట్ 150 దేశాల్లో లైవ్ టెలికాస్ట్ అవుతుంది.
----MSL

**BANDI SANJAY**

ఎంపి లాడ్స్ నిధులను నిక్పక్షపాతంగా పేదప్రజల అభివృద్ధి   కోసం వెచ్చిస్తున్నామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో బతుకు దెరువు కోల్పోయిన  13 కుటుంబాలకు చెందిన మంత్రి  13 డ్రిల్లింగ్ మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

**(BYTE)**

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పెయి  , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.
పీటీసీ, కరీంనగర్

**PONGULETI**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి   కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు.. 'జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ ' కార్యక్రమంలో పాల్గొని , భద్రాద్రి కొత్తగూడెంలోని కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు.

**(BYTE)**

ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ మొక్కను నాటారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో ఎంపీలు రఘురామరెడ్డి , బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీటీసీ, కొత్తగూడెం

**HARISH RAO**

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తో బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు రహస్యంగా సమావేశమయ్యారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. పీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని , సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎక్స్ వేదికగా హరీశ్ రావు విమర్శించారు.

X

**PJTAU**

వ్యవసాయ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్, కమ్యూనిటీ సైన్సెస్, వెటర్నరీ సైన్సెస్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ , బీఎఫ్ఎస్సీ తదితర కోర్సులు ఉన్నాయి. టీజీ ఎప్ సెట్ లో అర్హత సాధించిన విద్యార్థులు జూన్ 28 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

PN

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**TS EdCET**

2025-26 విద్యా సంవత్సరానికి గాను బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష - టీజీ ఎడ్ సెట్ రేపు జరగనుంది. దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య బైరు వెంకట్రాం రెడ్డి తెలిపారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉటుందని చెప్పారు. కాగా, ఈ పరీక్షకు మొత్తం 38 వేల 758 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు.

PN

**NO TOBACO DAY**

ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పొగాకు వ్యతిరేకం దినం పాటిస్తున్నారు . పొగాకు వాడకానికి ముగింపు పలకాలన్న లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) దీనిని ప్రవేశపెట్టింది. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను నివారించేందుకు, దీనిపై అవగాహన కలిగించేందుకు మొదటి సారిగా 1987లో పొగాకు వ్యతిరేక దినం పాటించారు . ప్రపంచ వ్యాప్తంగా 1.3 బిలియన్ మంది పొగాకును వినియోగిస్తున్నట్లు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్నట్లు డబ్ల్యూహెచ్ఓ నివేదికలో పేర్కొంది.

పొగాకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. ఆసిఫాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పొగాకు వ్యతిరేకం దినోత్సవ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

Desk, PTC-ASIFABAD

**NO TOBACCO DAY**

ప్యాసీవ్ స్మోకింగ్  నివారించడం ద్వారా వ్యక్తిగత , కుటుంబ,సామాజిక ఆరోగ్యం కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావా లని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.అర్.సునీత పిలుపునిచ్చారు. జూన్ 14వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కాక్షిదారులు సద్వినియోగం చేసుకువాలని సూచించారు.

**(BYTE)**

వనపర్తి జిల్లా ప్రధాన  న్యాయస్థానం ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి ఎమ్మార్ సునీత అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవ కార్యక్రమంలో న్యాయవాదులు , కోర్టు సిబ్బందితో పొగాకు నివారణ ప్రతిజ్ఞను చేయించారు.
పీటీసీ, వనపర్తి

**సీతక్క**

వరిధాన్యం కొనుగోలు , ఇందిరమ్మ ఇండ్లు , భూ భారతి , వానాకాలం పంట సన్నద్ధతపై మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

**(SITAKKA BYTE)**

పీటీసీ, మంచిర్యాల

**WEATHER UPDATE**

నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్న నేపథ్యంలో ఈరోజు , రేపు రాష్ట్రంలో ఈదురు గాలులతో తేలికపాటి నుంచి ఓ మోస్తరు  వర్షాలు  కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా మినహా దాదాపు అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరిక

జారీ చేసింది. రుతుపవనాల ప్రభావంతో రాబోయే మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువ నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

PN

**NAGARJUNA SAGAR**

నాగార్జున సాగర్ జలాశయంలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి రెండు అడుగుల దూరంలో ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 512 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగు , తాగు నీటి అవసరాలకు సాగర్ కుడి కాలువ ద్వారా 5 వేల 598 క్యూసెక్కుల నీటిని, హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం మరో 450 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం ఎగువ నుంచి ఎలాంటి వరద నీరు రావడం లేదు.

పీటీసీ, నల్లగొండ

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.